గాంధీజీఆ శయాలనునె రవేర్చాలి

కుష్టుని వారణపైని ర్వహించినకి ్వజ్‌పోటీల్లోవిజే తకుబ హుమతిఅం దజేస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

- కలెక్టర్‌తే జస్‌నం దలాల్ పవార్
- మహాత్మా గాంధీకి ఘన నివాళి

వనపర్తి, జనవరి 30: స్వాతంత్ర్య కోసం అహింస మార్గంలో పోరాడిన గాంధీజీ ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన దిశగా నేటి తరం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరులను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవడమే కాక వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ , తిరుపతిరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధన మేరకు దేశాన్ని కుష్టువ్యాధి రహితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాధిగ్రస్తులపై వివక్ష చూపకూడదన్నారు. అనంతరం జిల్లాను కుష్టువ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో కుష్టువ్యాధిపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన క్విజ్ పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా కుష్టువ్యాధితో బాధపడుతున్న వారికి పోషకాహార కిట్లను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

మహత్ముడి ఆశయాలను సాధిద్దాం

అలంపూర్, జనవరి 30: మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుద్దామని మండల వైద్యాధికారిణి ప్రసూణా రాణి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. కుష్టువ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని జీపీల వద్ద ఆరోగ్య కార్యకర్తల సమక్షంలో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి వివేకానంద యూత్ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అయిజ పట్టణంలో..

అయిజ, జనవరి 30: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం గాంధీజీ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించిన గొప్ప మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్షావలి ఆచారి, దేవరాజు, నాయకులు సాంబశివుడు, కృష్ణారెడ్డి, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, జనవరి 30 : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, మండల మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, జనవరి 30 : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ వహిదాఖాతీన్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్, రమేశ్, బీఆర్ఎస్ నాయకులు అబ్రహం, అంజి సాగర్ పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 30 : మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాజారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సూపరింటెండెంట్ పెద్ద నర్సన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి, డీటీ సురేశ్, ఆర్ఐ రామకృష్ణ, వైద్య సిబ్బంది సత్యమ్మ, నాగమ్మ, నాగేందర్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

వనపర్తి టౌన్, జనవరి 30 : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ, గాంధీచౌక్‌లో కాంగ్రెస్, ఇతర పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గాంధీచౌక్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీజేఏసీ నేతలు, కాంగ్రెస్ నాయకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జనవరి 30: మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాములు సాగర్, పుల్లారావు, బ్రహ్మం పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సహకరించాలి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- వాడివేడిగా మానవపాడు మండల సర్వసభ్య సమావేశం


ఎమ్మెల్యే విజయుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు,సిబ్బంది

మానవపాడు, జనవరి 30: గ్రామాల్లో సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అశోక్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐదేండ్ల పాటు సర్పంచ్‌గా విధులు నిర్వహించినా.. అధికారుల సమన్వయం లేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని సర్పంచులు, ఎంపీటీసీలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలతో చందాలు వసూలు చేసి అభివృద్ధి చేసుకునే శక్తి తమకు మాకుందని.. సరిగ్గా విధులు నిర్వహించి ఉంటే ఈ దుస్థితి ఉండేదికాదని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు-మనబడి కింద చేపట్టిన పనులు అధ్వానంగా ఉన్నాయని.. లక్షలాది రూపాయలు కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి అధికారులు పనిచేశారని మండిపడ్డారు. అధికారులు సరిగ్గా విధులు నిర్వహించడంలేదని అమరవాయి ఎంపీటీసీ రోషన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలుంటే పిల్లలని చేర్చడానికి ఎవరూ ముందుకు రారన్నారు. తమ పదవీ కాలం పూర్తయినా ఒక్క సమస్య పరిష్కారం కాలేదని కలుకుంట్ల సర్పంచ్ ఆత్మలింగారెడ్డి ప్రశ్నించారు. అనంతరం నిర్వహించిన ఐసీడీఎస్ సమీక్షలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం ఇవ్వకపోతే 155209కు కాల్ చేయాలని సూపర్‌వైజర్ ఆస్మా సూచించారు. స్పందించిన ఎంపీపీ అశోక్‌రెడ్డి ఐసీడీఎస్ జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో అంగన్‌వాడీ వ్యవస్థనే గాడి తప్పిందన్నారు. అధికారులతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సిబ్బంది రాకుండా నిర్లక్ష్యం చేస్తూ పిల్లలు, గర్భిణులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీడీపీవో సుజాతపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది విధులు చేపట్టడం లేదని తెలిసినా జిల్లా, మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళా సంఘంలో 6వేల మంది సభ్యులు ఉండగా కేవలం 8వందల మందికి మాత్రమే బీమా చేశారని వెంటనే అందరికీ బీమా చేయాలని సభ్యులు కోరారు. మిషన్ భగీరథ నీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎంపీటీసీ రోషన్న మండిపడ్డారు. మానవపాడు మండలానికి మంజూరైన గురుకుల పాఠశాల గట్టులో కొనసాగుతోందని.. తిరిగి మానవపాడులో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలుకుంట్ల సర్పంచ్ ఆత్మలింగారెడ్డి ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు గ్రామాలను విజిట్ చేస్తున్నామని, అధికారులు కూడా సమన్వయంగా పనిచేసి ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. అనంతరం మొదటిసారి సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయుడిని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 30 : దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం అమరవీరుల సంస్మరణ సందర్భంగా కలెక్టర్‌తో పాటు అధికారులు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ప్రణంగా పెట్టి అమరులుగా నిలిచారని వారి త్యాగాలను గుర్తిస్తూ వాటిని భావి తరాలకు గుర్తుచేయడం మన బాధ్యత అన్నారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అలుపెరగని పోరాటం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వ చౌహన్, ఏవో భద్రప్ప పాల్గొన్నారు.

మౌనం పాటిస్తున్నకలె క్టర్, అదనపు కలెక్టర్లు

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 30 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. మున్సిపల్ చైర్మన్‌గట్టుయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన 2024-25 సంవత్సరానికి సంబంధించిన మున్సిపాలిటీ అంచనా బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి రూ.28 కోట్ల అంచనా బడ్జెట్‌ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సకాలంలో ట్యాక్స్‌లను సేకరించి ఆదాయం పెంపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా వెంచర్లు వేసినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించేలా అధికారులను సమయాత్తం చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలోని అగ్రిగోల్డ్ వెంచర్ అక్రమాలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ ఇంజినీర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. అంతకుముందు ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనులు కొనసాగించి, వనపర్తిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఇకపై జరిగే ప్రతి మున్సిపాలిటీ సమావేశానికి అందరూ అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, వార్డు కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మహేశ్, నక్కమహేశ్, కృష్ణ, బ్రహ్మాచారి, సత్యంసాగర్, రవి, నారాయణ, కృష్ణ, భువనేశ్వరి, రమాదేవి, జయసుధ, లక్ష్మి, సుమిత్ర, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవనాలు ప్రారంభం

గోపాల్‌పేట, జనవరి 30 : గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను మంగళవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. గోపాల్‌పేట మండలంలోని పాటిగడ్డ తండా, అమడాలకుంట తండా రేవల్లి మండలంలోని గొల్లపల్లిలో గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంద భార్గవి, ఎంపీపీ సేనాపతి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, సర్పంచులు పాత్లావత్ శంకర్‌నాయక్, కాట్రావత్ షాలీ, సునీల్ కుమార్, ఎంపీటీసీలు శాంతి, శ్రీదేవి ఎంపీడీవో హుస్సేనప్ప, సుజాత నాయకులు పాల్గొన్నారు.

తాసీల్దార్ కార్యాలయం తనిఖీ

పాన్‌గల్, జనవరి 30 : మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది పనితీరును తాసీల్దార్ అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ప్రతిఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ధరణి రిజిస్ట్రేషన్‌లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యాలయంలో ఆర్ ఐలు తిరుపతయ్య, మహేశ్, సిబ్బంది ఉన్నారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఇటిక్యాల, జనవరి 30: పురుగుమందు తాగి వ్యక్తి మృతిచెందిన ఘటన షాబాదాలో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన చాకలిరాముడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సోమవారం రాత్రి పురుగుమందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న రాముడిను చికిత్స నిమిత్తం గద్వాల ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

ఎంపీపీపై అసమ్మతి తీర్మానం రద్దు

ధరూరు, జనవరి 30 : నేడు జరుగబోయే ఎంపీపీపై అసమ్మతి తీర్మాన కార్యక్రమం రద్దు చేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. నెల కిందట ఎంపీపీ నజుమున్నీసా బేగంను తొలగించాలని బీఆర్ఎస్ ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు తీర్మానం అందజేశారు. అయితే ఆమె దీన్ని సవాలు చేస్తూ హైకోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో అసమ్మతి తీర్మానాన్ని రద్దు చేసినట్లు తెలిపారు.

చోరీ కేసులో మూడేండ్లు జైలు శిక్ష

వనపర్తి టౌన్/గోపాల్‌పేట, జనవరి 30 : దొంగతనం కేసులో నిందితుడికి మూడేండ్ల జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు సీఐ మహేశ్వర్ రావు చెప్పారు. గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023, ఫిబ్రవరి 8న కిరాణా దుకాణం యజమాని శ్రీనివాసులు రోజులాగే దుకాణాన్ని మూసుకొని ఇంటికి వెళ్లి పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం షాపు దగ్గరికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రూ.15వేల నగదు, 4 నూనె డబ్బాలు, 20 తులాల వెండి వస్తువులు, టీవీ దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అదేవిధంగా పెద్దకొత్తపల్లి మండలం మర్రికల్ గ్రామానికి చెందిన వెంకటేశ్‌పై కేసు నమోదు చేయగా జిల్లా రెండో అదనపు కోర్టులో విచారణ జరుపుతుండగా సోమవారం జడ్జిలు సునీత, జానకి సాక్ష్యాలు రుజువు కావడంతో నిందితుడికి మూడేండ్ల జైలుశిక్ష, రూ.వేయి జరిమానా విధించినట్లు సీఐ చెప్పారు.

సమతుల్య ఆహారంపై అవగాహన

గోపాల్‌పేట, జనవరి 30 : రేవల్లి మండలంలోని చెన్నారంలో హైదరాబాద్ సైఫాబాద్‌కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు మంగళవారం సమతుల్య ఆహారంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మంచి ఆరోగ్యం కోసం పోషకాహారం ఎంతో ముఖ్యమని, వాటిని ఎంత మోతాదులో వాడాలో వాటిలోని పోషకాలు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినులు భార్గవి, శృతి, దీప, మౌనిక, చందన, రజిత, తేజస్విని, పరిమళ, శృతి ఉన్నారు.

హామీలను అమలు చేస్తాం

క్రిష్ణంపల్లిలో జీపీ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

అమరచింత, జనవరి 30 : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని క్రిష్ణంపల్లి, మిట్టనందిమల్ల గ్రామాల్లో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాలు, చింతరెడ్డిపల్లి గ్రామంలో రూ.6లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆయా గ్రామాల సర్పంచులు చెన్నమ్మ, సర్వారెడ్డి, శ్రీనివాసురెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

బాధితకు టుంబస భ్యులనుప రామర్శిస్తున్న మాజీ మంత్రి

వనపర్తి, జనవరి 30 : మండలంలోని చందాపూర్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకుల కుటుంబీకులు మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళవారం వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కురుమూర్తి తండ్రి కావాలి నాగన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మృతుడి సమాధిపై పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాసుపురం గ్రామానికి చెందిన పశువుల లక్ష్మయ్య గుండెపోటుతో మృతిచెందగా.. వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని, అన్నివేళలా బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ అశోక్, దేవర్ల నర్సింహ, నాగరాజు, పెంటన్న, బాబూనాయక్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆరుగురికి ఉద్యోగాలు

అయిజ రూరల్, జనవరి 30: మండలం లోని చిన్నతాండ్రపాడుకు చెందిన ఆరుగురు స్టాఫ్‌నర్సు ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన స్టాఫ్‌నర్సు ఉద్యోగాలు సాధించిన సాయిరాఘవేంద్ర, లావణ్య, సుజాత, వీరేశమ్మ, జైపాల్, సుభాషిణితోపాటు తల్లిదండ్రులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

అసైన్డ్ భూమిని పరిశీలించిన కలెక్టర్

వీపనగండ్ల, జనవరి30 : మండలంలోని గోపల్‌దిన్నె, రంగవరం గ్రామాల మధ్యలో నున్న 357సర్వే నెంబర్‌లో 351 ఎకరాల 36 గుంటల అసైన్డ్ భూమిని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆర్డీవో పద్మావతితో కలిసి క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. గత ప్రభుత్వాలు గోపల్‌దిన్నె, రంగవరం, పుల్గర్‌చర్ల రైతులకు 357 సర్వే నెంబర్ అసైన్డ్ భూమిని భూ పంపిణీ పథకం కింద అసైన్డ్ పట్టా అందజేశారు. ఇదిలా ఉండగా పట్టా పొందిన కొందరు రైతులు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో స్థానికంగా ఉన్న కొందరు రైతులు దౌర్జన్యంగా భూమిని సాగుచేస్తున్నట్లు ఆరోపించారు. దీంతో రెవెన్యూ అధికారులు నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ వరలక్ష్మికి ఆదేశాలు జారీ చేశారు. గతంలో పొందిన భూమి సర్టిఫికెట్లు, ప్రస్తుతం ఖాస్తులో ఉన్న రైతుల ఆధారంగా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీటీ కురుమూర్తి, లక్ష్మీకాంత్, ఆర్ఐ కురుమయ్య, ఎస్సై రవిప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు పాటుపడదాం

గద్వాలటౌన్, జనవరి 30 : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ పాటు పడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప పిలుపునిచ్చారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లోని బస్తీ దవాఖానలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బంది కుష్టువ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. అలాగే కుష్టువ్యాధితో అంగవైకల్యం కలిగిన వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసులు, డాక్టర్లు స్రవంతి, ఇర్షాద్, రాజు, రాధిక, మాధుర్యతో పాటు వైద్యాధికారులు మల్లికార్జున్, రామకృష్ణ, శివన్న, మధుసూదన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి మద్దిలేటి

వనపర్తి టౌన్, జనవరి 30 : ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు జరుగనున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి మద్దిలేటి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంటల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 43కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఫస్ట్, సెకండియర్ కలిసి మొత్తం 6,438మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు , మధ్యాహ్నం 2 నుంచి 5గంటల రెండు సెషన్స్‌ల్లో జరుగుతాయన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా సజావుగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ప్రకాశంశెట్టి, కె.శ్రీనివాసులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

పాన్‌గల్, జనవరి 30 : విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఇంటర్ జిల్లా విద్యాధికారి మద్దిలేటి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మంగళవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదవాలన్నారు. గతేడాది మాదిరిగానే ఈ విద్యాసంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థుల డ్యాన్స్ ఆకట్టుకున్నది.

పెండింగ్ బిల్లులు చెల్లించరా?

గట్టు, జనవరి 30 : పదవీకాలం ముగుస్తున్నప్పటికీ తమకు ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని మండలంలోని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల మహిళా సమాఖ్య భవనంలో మండల పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ విజయ్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ ఒకటి, రెండు రోజుల్లో తమ పదవీకాలం ముగుస్తోందని, అయినా తమకు బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గట్టులో రిజిస్ట్రేషన్లు ఇష్టాన